సాక్షి విశాఖపట్నం

ఆదివారం । 17 । సెప్టెంబర్ । 2023



చైనాకు కార్గో సేవలు

బీసీటీపీఎల్ విశాఖ నుంచి చైనాలోని పాంగై పోర్టుకు కొత్త కంటైనర్ సేవలను శనివారం ప్రారంభించింది.

8లో



ఆర్థికంగా 'కాపు' కాస్తున్నారు

నాలుగో ఏడాది వైఎస్సార్ కాపు నేస్తం పథకం కింద మహిళల అకౌంట్లలో ప్రభుత్వం నగదు జమ చేసింది.

13లో



25 వరకు సింహాద్రి రద్దు

ఆధునికీకరణ పనుల కారణంగా విశాఖ నుంచి, విశాఖ మీదుగా ప్రయాణించే పలు రైళ్లను రద్దు చేశారు.

13లో

న్యూస్‌రీల్


డీసీపీ-1గా శ్రీనివాసరావు బాధ్యతల స్వీకరణ



సీపీ రవిశంకర్‌ను పుష్పగుచ్ఛం అందజేస్తున్న డీసీపీ-1 శ్రీనివాసరావు

దొండపర్తి: నగర నూతన డీసీపీ–1(లా అండ్ ఆర్డర్)గా కంచి శ్రీనివాసరావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు డీసీపీగా ఉన్న విద్యాసాగర్‌నాయుడు నుంచి చార్జ్ తీసుకున్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎ.రవిశంకర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. శ్రీనివాసరావు ఇటీవల అనంతపురం జిల్లా ఎస్పీగా విధులు నిర్వర్తించారు. ప్రస్తుతం ప్రభుత్వం విశాఖ డీసీపీగా బదిలీ చేసింది. ఆయన గతంలో విశాఖలో స్పెషల్ బ్రాంచ్ ఏడీసీపీగా పనిచేశారు.

పౌరగ్రంథాలయం ఒక వరం



పౌరగ్రంథాలయాన్ని పరిశీలిస్తున్న డీఎఫ్‌వో అనంత్ శంకర్

సీతంపేట: విశాఖ పౌరగ్రంథాలయం అందమైన ప్రదేశాల్లో ఒకటని డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ (ఐఎఫ్‌ఎస్) అనంత్ శంకర్ అన్నారు. శనివారం ఆయన ద్వారకానగర్ పౌరగ్రంథాలయాన్ని సందర్శించారు. లైబ్రరీ సెక్రటరీ డి.ఎస్.వర్మ గ్రంథాలయంలోని అన్ని విభాగాలు, సౌకర్యాలు చూపించి వివరించారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులతో సంభాషించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లైబ్రరీలో చాలా సదుపాయాలు కల్పించారన్నారు. తానుకూడా లైబ్రరీలో భాగస్వామ్యం అవడానికి ఇష్టపడుతున్నానని, ప్రకృతిలో నేర్చుకునే అనుభవాన్ని అందించడానికి సహకరించాలని అనుకుంటున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథపాలకురాలు దుర్గారాణి పాల్గొన్నారు.

భారత్-ఆస్ట్రేలియా మ్యాచ్ ఏర్పాట్లపై సమీక్ష

విశాఖ స్పోర్ట్స్ : వైఎస్సార్ స్టేడియం వేదికగా నవంబర్‌లో జరగనున్న భారత్–ఆస్ట్రేలియా టీ–20 మ్యాచ్ కోసం స్టేడియంలో ఏర్పాట్లపై ఏసీఏ అపెక్స్ కౌన్సిల్ కార్యదర్శి ఎస్ఆర్ గోపీనాథరెడ్డి సమీక్షించారు. శనివారం స్టేడియంలో అధికారులతో కలిసి పర్యటించారు. స్టేడియంలో జరగాల్సిన పనులు, వసతులపై చర్చించి సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. పిచ్, గ్యాలరీ, ఫ్లడ్‌లైట్లను పరిశీలించారు. కార్యక్రమంలో అపెక్స్ కౌన్సిల్ ప్రతినిధులు, మ్యాచ్ నిర్వాహక కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

'ఘన'పతులు

నగరంలో భారీ విగ్రహాలు వినాయక చవితి ఉత్సవాలకు సిద్ధమవుతున్నాయి. బీహెచ్‌ఈఎల్ దరి గ్లోబెక్స్ థియేటర్స్ వద్ద బచ్చల త్రిమూర్తులు ఆధ్వర్యంలో 112 అడుగుల విగ్రహం, పాతగాజువాక దరి లంకా మైదానంలో కొసిరెడ్డి గణేష్ ఆధ్వర్యంలో 117 అడుగుల విగ్రహం, దొండపర్తిలోని రామాలయం వద్ద వైఎస్ జగన్ యువసేన ఆధ్వర్యంలో 108 అడుగుల భారీ గణనాథుడి విగ్రహాలు ముస్తాబవుతున్నాయి.

◆ఆయుర్ గణపతి @ 112



గాజువాక: మహాగణపతి యువజన సేవా సంస్థ ఆధ్వర్యంలో బీహెచ్‌ఈఎల్ దరి గ్లోబెక్స్ థియేటర్స్ పక్కన 112 అడుగుల ఆయుర్ గణపతి ఉత్సవాలకు ముస్తాబవుతున్నాడు. చంపావతి నదీ తీరం నుంచి తీసుకొచ్చిన మట్టిని ఇక్కడి స్వచ్ఛమైన మట్టిలో కలిపి విగ్రహాన్ని రూపొందించారు. ప్రముఖ ఆయుర్వేద వైద్యుడు ధన్వంతరి రవికుమార్ సారథ్యంలో 109 వన మూలికలను విగ్రహ తయారీలో ఉపయోగించారు. సూర్యనారాయణ స్వామి రథంపై వినాయకుడు ప్రయాణిస్తున్నట్టు ఆయుష్ గణపతిని తయారు చేశారు. భక్తులకు ఎటువంటి వైరస్‌లు సోకకుండా ఈ జాగ్రత్తలు తీసుకున్నట్టు నిర్వాహకుడు బచ్చల త్రిమూర్తులు తెలిపారు. వినాయక మండపం కోసం వేసిన సెట్‌ను గోల్డెన్ టెంపుల్ మాదిరిగా తీర్చిదిద్దారు. ఇందుకోసం నర్సీపట్నం, ఏటి కొప్పాక, పశ్చిమ బెంగాల్‌కు చెందిన 260 మంది కళాకారులు పని చేసినట్టు త్రిమూర్తులు పేర్కొన్నారు. ఈ మండపం ప్రవేశద్వారంలో దేవతామూర్తుల విగ్రహాలు దర్శనమిస్తాయని తెలిపారు. మొత్తం మండపం నిర్మాణం కోసం 9 టన్నుల మట్టి, 18 టన్నుల ఐరన్, 3 వేల టన్నుల సరుగుడు కర్రలు, ఒకటిన్నర టన్నుల వెదురు కర్రలు ఉపయోగించినట్టు వెల్లడించారు.

◆విఘ్నగణపతి @108



సీతమ్మధార: వైఎస్ జగన్ యువసేన ఆధ్వర్యంలో దొండపర్తిలోని రామాలయం వద్ద 108 అడుగుల భారీ గణనాథుడి విగ్రహం ముస్తాబవుతోంది. ఖరగ్‌పూర్‌కు చెందిన శక్తిపాల్ బృందంచే బెంగాల్ నుంచి తీసుకొచ్చిన మట్టితో విష్ణుమూర్తి ఆకారంలో వినాయకుడి విగ్రహం రూపొందిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ 27వ వార్డు అధ్యక్షుడు నీలాపు సర్వేశ్వరరెడ్డి, టీం తెలిపారు. 12 మంది కళాకారులు 30 రోజులుగా కష్టపడి విగ్రహం రూపొందిస్తున్నారని వెల్లడించారు. ఆదివారం రాత్రికి విగ్రహం పూర్తవుతుందని.. విగ్రహ తయారీలో 12 టన్నుల మట్టిని వినియోగించినట్లు చెప్పారు.

◆పంచముఖ మహాగణపతి @ 117



గాజువాక: ఎస్వీ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఆధ్వర్యంలో లంకా మైదానంలో ఈసారి అనంత పంచముఖ మహాగణపతి విగ్రహాన్ని తీర్చిదిద్దుతున్నారు. తెలంగాణకు చెందిన ప్రసిద్ధ కళాకారుడు కొత్తకొండ నగేష్ పర్యవేక్షణలో పశ్చిమబెంగాల్, ఒడిశా రాష్ట్రాలకు చెందిన 26 మంది కళాకారులు విగ్రహ తయారీలో నిమగ్నమయ్యారు. 117 అడుగుల ఎత్తయిన వినాయక విగ్రహం తయారీ కోసం 120 అడుగుల ఎత్తు, 39 అడుగుల వెడల్పుతో మండపాన్ని రూపొందించారు. పూర్తిగా ఎకో ఫ్రెండ్లీగా దీన్ని రూపొందించినట్టు ఉత్సవ నిర్వాహకుడు కొసిరెడ్డి గణేష్ తెలిపారు. విగ్రహ తయారీ కోసం గడ్డి, చెరువు మట్టి, కోల్‌కతా నుంచి గంగానది మట్టిని ఉపయోగించారు. గణపతి విగ్రహానికి ఆనుకుని 35 అడుగుల వెడల్పు, 10 అడుగుల ఎత్తయిన అనంత పద్మనాభ స్వామి విగ్రహాన్ని రూపొందించారు. అనకాపల్లికి చెందిన ఆరిపాక కృష్ణ ఈ విగ్రహాన్ని తయారు చేశారు. మండపంలోకి వెళ్లగానే తొలుత అందరికీ కనిపించే విధంగా సింహాద్రి అప్పన్న విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నారు. మండపం వద్ద యాగశాల నిర్మించారు. ఈసారి రికార్డు సాధించడం కోసం లక్ష మంది భక్తులతో వినాయక కోటి నామాల పుస్తకాలు రాయిస్తున్నారు. ఈ పుస్తకాలను కాణిపాకం వినాయక ఆలయానికి అప్పగిస్తామని గణేష్ తెలిపారు. ఈ విగ్రహాల తయారీకి 8 టన్నుల మట్టి, 5 టన్నుల వెదురు, 20 టన్నుల ఐరన్ ఉపయోగించినట్టు తెలిపారు. లైటింగ్, డెకరేషన్ మొత్తం బెంగాల్ కళాకారులకు అప్పగించారు.

మట్టి విగ్రహం.. గట్టి సంకల్పం



విజేతలతో కాలుష్య నియంత్రణ మండలి ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ నాగిరెడ్డి, జీవీఎంసీ అదనపు కమిషనర్ శ్రీనివాసరావు, రవీంద్ర భారతి విద్యా సంస్థల చీఫ్ జనరల్ మేనేజర్ వసంత



గణపతి భక్తులం.. ప్రకృతి ప్రేమికులం..

- 'చిన్నారుల చేతుల్లో మట్టి గణపతి' కార్యక్రమానికి విశేష స్పందన
- 'సాక్షి'మీడియా గ్రూప్, కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో నిర్వహణ

సీతమ్మధార: 'సాక్షి' మీడియా గ్రూప్, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి సంయుక్త నిర్వహణలో శనివారం జరిగిన 'చిన్నారుల చేతుల్లో మట్టి గణపతి' కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ద్వారకానగర్‌లోని రవీంద్రభారతి స్కూల్‌లో విద్యార్థులు పోటాపోటీగా గణపతి ప్రతిమలు తయారు చేసి తమలోని సృజనాత్మకతను వెలికితీశారు. ముందుగా రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ జి.నాగిరెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సంస్కృతి సంప్రదాయాలను గౌరవిస్తూ.. వినాయక చవితి వేడుకలు జరుపుకోవాలన్నారు. కలర్‌ఫుల్‌గా మెరిసిపోతూ ఉండే వినాయక విగ్రహాలు ఆకర్షిస్తాయని.. కానీ వాటి వల్ల మన ఆరోగ్యానికి హాని జరుగుతుందన్నారు. అందుకే మట్టి గణపతి ప్రతిమలకు పూజిద్దాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం అని పిలుపునిచ్చారు. అసిస్టెంట్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ ఎ.శ్రీరామూర్తి మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయన పదార్థాలతో తయారు చేసిన గణనాథుని విగ్రహాలను వినియోగించడం ద్వారా అనేక అనర్థాలు ఉంటాయన్నారు. నీటి కాలుష్యం పెరిగిపోతుందని.. ఆ ప్రభావంతో తాగునీటి వనరులు కూడా కలుషితం అయ్యే ప్రమాదం ఉందన్నారు. జీవీఎంసీ అడిషనల్ కమిషనర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ జీవీఎంసీ పరిధిలో స్కూళ్లు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కాగా.. పోటీల్లో మొదటి బహుమతి డి.లిఖిత(10వ తరగతి), ద్వితీయ బహుమతి ఎ.ప్రణతి(7వ తరగతి), తృతీయ బహుమతి యశస్విని(9వ తరగతి) కైవసం చేసుకున్నారు. వీరితో పాటు పలువురికి అతిథులు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఏయూ విశ్రాంత ఆచార్యుడు ఉదయ్ భాస్కరరెడ్డి, రవీంద్ర భారతి విద్యా సంస్థల చీఫ్ జనరల్ మేనేజర్ వసంత, 'సాక్షి' విశాఖ బ్రాంచ్ మేనేజర్ చంద్రరావు, 'సాక్షి' బ్యూరో చీఫ్ కె.జి.రాఘవేంద్ర రెడ్డి, యాడ్స్ డీజీఎం శ్రీనివాస్, 'సాక్షి' టీవీ ప్రతినిధి రామచంద్రరావు, పాఠశాల ఇన్‌చార్జి వెంకట్, ప్రిన్సిపాల్ రమాదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఇంజినీర్ నాగిరెడ్డి



విఘ్ననాయకుడికి తుది రూపు

ఫౌంటైన్ కాదు.. పైప్‌లైన్!





పగిలిన పైపు నుంచి ఎగిసిపడుతున్న నీరు (ఇన్‌సెట్) పైపు పగిలిన స్థానంలో అమర్చిన పరికరం

ఆరిలోవ: హనుమంతవాక కూడలి సమీపంలో విశాలాక్షినగర్‌కు వెళ్లే రోడ్డులో శనివారం జీవీఎంసీ నీటి సరఫరా ప్రధాన పైప్‌లైన్ పగిలిపోయింది. దాని నుంచి నీరు సుమారు 50 అడుగుల మేర పైకి ఎగిసిపడింది. కొన్ని వేల కుటుంబాలకు సరిపడా తాగునీరు వృథాగా రోడ్డు పాలైంది. టీఎస్సార్ కాంప్లెక్స్ నుంచి ప్రధాన పైప్‌లైన్ ద్వారా ఆర్టీసీ కాంప్లెక్స్, మద్దిలపాలెం, ఇసుకతోట, వెంకోజీపాలెం, హనుమంతవాక మీదుగా అటు విశాలాక్షినగర్, ఇటు డెయిరీఫారం, ఆరిలోవ ప్రజలకు తాగునీరు సరఫరా చేస్తున్నారు. కాగా.. హనుమంతవాక కూడలి నుంచి విశాలాక్షినగర్ మీదుగా కైలాసగిరి కూడలి వరకు రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా పొక్లెయిన్ రోడ్డు అంచులు తవ్వుతున్న క్రమంలో బలంగా తగలడంతో ప్రధాన పైప్‌లైన్ పగిలిపోయింది. దీంతో తాగునీరు వృథా అయింది. వెంటనే స్పందించిన నీటి సరఫరా విభాగం అధికారులు టీఎస్సార్ కాంప్లెక్స్ వద్ద నీటి సరఫరాను నిలిపివేశారు. పగిలిన పైపులను తొలగించి కొత్త పైపు భాగాలు అమర్చారు. సాయంత్రం నీటి సరఫరాను పునరుద్ధరించారు.

24న న్యాయస్థానాల సముదాయం ప్రారంభం

విశాఖ లీగల్ : విశాఖలో నూతనంగా నిర్మించిన న్యాయస్థానాల సముదాయాన్ని ఈనెల 24న ప్రారంభిస్తున్నట్లు విశాఖ న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు చింతపల్లి రాంబాబు తెలిపారు. శనివారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి కార్యాలయంలో రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి యు.దుర్గాప్రసాద్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆలపాటి గిరిధర్, మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి ఎస్ శ్రీదేవి, సీనియర్ న్యాయవాదులు సమావేశమయ్యారు. రూ.5 కోట్లతో నూతనంగా నిర్మించిన న్యాయస్థానాల సముదాయాన్ని ఈనెల 24న ప్రారంభించనున్నట్టు రాంబాబు తెలిపారు. ఏడేళ్ల క్రితం ప్రారంభించిన న్యాయస్థానాల నిర్మాణం నేటికి పూర్తయిందని, ఈ సముదాయంలో కుటుంబ న్యాయస్థానాలు ఒకటి, రెండు, 10 క్రిమినల్ కోర్టులు బదిలీ చేస్తారని, దసరా సెలవుల అనంతరం కొత్త కోర్టులు అన్ని స్థాయిలో పనిచేస్తాయన్నారు. ఈ భవన ప్రారంభోత్సవానికి రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు వస్తున్నట్లు ఆయన చెప్పారు. కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం కార్యదర్శి పైలా శ్రీనివాసు, నమ్మి రావు, పూర్వ అధ్యక్షుడు జీల రవీంద్ర ప్రసాద్, కేఎస్ఎస్ సురేష్ కుమార్, జీ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

జియో ఇంజినీరింగ్ నిపుణులకు విస్తృత అవకాశాలు

విభాగంలో నూతన సమావేశ మందిరం ప్రారంభం



సమావేశ మందిరాన్ని ప్రారంభిస్తున్న వీసీ ప్రసాదరెడ్డి

ఏయూ క్యాంపస్: ఆంధ్ర విశ్వవిద్యాలయం జియో ఇంజినీరింగ్ విభాగంలో విద్యాభ్యాసం పూర్తి చేసే ప్రతి విద్యార్థికి మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఏయూ ఉపకులపతి ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి అన్నారు. శనివారం ఉదయం విభాగంలో నూతనంగా తీర్చిదిద్దిన సమావేశ మందిరం 'తేజస్'ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ తరగతి గదిలో నేర్చుకునే విద్యకు కొంత నైపుణ్యాలు జోడిస్తే దాని విలువ మరింత పెరుగుతుందన్నారు. దీనిలో భాగంగా వివిధ నైపుణ్య కార్యక్రమాలలో సర్టిఫికేషన్ కోర్సులను విద్యార్థులు చేయాలని సూచించారు. నాలుగేళ్ల కాలంలో ఏయూలోని ప్రతి విభాగాన్ని అభివృద్ధి చేసి నూతన జవసత్వాలను అందించామని చెప్పారు. భవిష్యత్తులో కోర్ బ్రాంచ్‌లకు డిమాండ్ గణనీయంగా పెరుగుతోందని, ఈ రంగాల్లో నిపుణత, సామర్థ్యాలున్న వారికి అపారమైన అవకాశాలు లభిస్తాయన్నారు. విభాగాధిపతి ఆచార్య వజీర్ మహమ్మద్ మాట్లాడుతూ విభాగాన్ని అభివృద్ధి చేసిన విధానం, మౌలిక వసతుల కల్పన తనకు వృత్తిపరమైన సంతృప్తినిచ్చాయన్నారు. త్వరలో తమ విభాగంలో సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఏర్పాటు అవుతుందని చెప్పారు. ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జి. శశిభూషణరావు, పలువురు ఆచార్యులు, విశ్రాంత ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఫుడ్‌క్రాఫ్ట్ కోర్సుల సిలబస్‌లో మార్పులు

ఆరిలోవ: ఫుడ్‌క్రాఫ్ట్ కోర్సుల సిలబస్‌లో మార్పులకు చర్యలు చేపడుతున్నట్లు ఫుడ్‌క్రాఫ్ట్ ఇన్‌స్టిట్యూట్ ప్రిన్సిపాల్ కె.వెంకటరమణ తెలిపారు. ఇన్‌స్టిట్యూట్‌లో అధ్యాపకులతో శనివారం ఆయన సమావేశమయ్యారు. సిలబస్‌లో సవరించాల్సిన పాఠ్యాంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సవరించాల్సిన పాఠ్యాంశాలపై నివేదిక తయారు చేసి పరిశీలన కోసం పరిశ్రమల నిపుణులకు పంపిస్తామన్నారు. అధ్యాపకులు రవి, పార్థసారధి, కుముదిని పాల్గొన్నారు.

'కులం పేరుతో విమర్శించడం బాధాకరం'

సీతమ్మధార : మాజీ సీఎం చంద్రబాబు అరెస్ట్ నేపథ్యంలో బెంగళూరులో జరిగిన నిరసన కార్యక్రమంలో ఓ మహిళ రజక కులంపై విమర్శలు చేయడం బాధాకరమని రాష్ట్ర బీసీ, రజక కార్పొరేషన్ డైరెక్టర్ ఈగలపాటి యువశ్రీ అన్నారు. ఒక కులాన్ని కించపరుస్తూ మాట్లాడిన మాటలు సరైనవి కావని, దీన్ని రజక కుల సంఘం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. వ్యాఖ్యలు చేసిన మహిళ వెంటనే క్షమాపణ చెప్పాలన్నారు.

గిరిజన సహకార సంస్థ :: విశాఖపట్నం

పత్రికా ప్రకటన


అన్నాపంతుల ప్రసన్న కుమార్
సేల్స్ పర్సన్

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, శ్రీ అన్నాపంతుల ప్రసన్న కుమార్, సేల్స్ పర్సన్, గిరిజన సహకార సంస్థ, మిల్లెన్నియం అవుట్‌లెట్, విశాఖపట్నం నందు 2015 సంవత్సరం నుండి పని చేసియున్నారు. రూ. 17,92,384ల జి.సి.సి. సరుకులు అమ్మిన సొమ్మును అప్పగించకుండా విధులకు గైర్హాజరు అయినారు. ఫోన్ చేసిన లిఫ్ట్ చేయక పోవడము, సరైన ఇంటి అడ్రస్ కూడా ఇవ్వకుండా గైర్హాజరు అయి వున్నారు. కావున ఈ విషయమును సదరు శ్రీ అన్నాపంతుల ప్రసన్న కుమార్, సేల్స్ పర్సన్, గిరిజన సహకార సంస్థ, మిల్లెన్నియం అవుట్‌లెట్, విశాఖపట్నం వారికి ఈ పత్రికా ప్రకటన ద్వారా తెలియపర్చుచున్నాము. ఈ పత్రికా ప్రకటన ప్రచురించిన 15 రోజులలో సంస్థకు చెల్లించవలసిన మొత్తం సొమ్మును చెల్లించవలసియున్నది. లేని యెడల చట్టరీత్యా తగు క్రిమినల్ చర్యలు తీసుకొనగలమని పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

జనరల్ మేనేజర్ (రిటైల్ మార్కెటింగ్),
సెల్: 9490796067

విశాఖ నుంచి చైనాకు కంటైనర్ కార్గో సేవలు

సాక్షి, విశాఖపట్నం: సరకు రవాణాలో విశాఖపట్నం కంటైనర్ టెర్మినల్ ప్రైవేట్ లిమిటెడ్(వీసీటీపీఎల్) ఎప్పటికప్పుడు అంతర్జాతీయంగా అభివృద్ధి చెందేందుకు అడుగులు వేస్తోంది. ఇటీవలే మలేషియా వైపు కొత్త కంటైనర్ సర్వీస్ ప్రారంభించిన వీసీటీపీఎల్ తాజాగా.. షాంగై పోర్టుకు మరో సర్వీసును అందుబాటులోకి తీసుకొచ్చింది. ఫార్ ఈస్ట్ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ సర్వీస్ పేరుతో శనివారం అంతర్జాతీయ కంటైనర్ సేవలు మొదలయ్యాయని అధికారులు వెల్లడించారు. చైనాకు చెందిన 50 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన ఎంవీ రెన్‌జైన్-27 కార్గోషిప్.. విశాఖ నుంచి చెన్నై, మలేసియాలోని వెస్ట్‌పోర్ట్ క్లాంగ్ మీదుగా సౌత్ చైనాలోని షెకావ్, నార్త్ చైనాకు చెందిన క్వింగ్దావ్, షాంగై పోర్టు, ఈస్ట్ చైనాలోని నింగ్బో పోర్టు వరకు కంటైనర్ సేవలు మొదలు పెట్టినట్లు అధికారులు తెలిపారు.

పకడ్బందీగా ఆరోగ్య సురక్ష సర్వే


సర్వేను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో జగదీశ్వరరావు

మధురవాడ: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జగదీశ్వరరావు అన్నారు. శనివారం మధురవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని స్వతంత్రనగర్, చంద్రంపాలెం తదితర ప్రాంతాలలో వైద్య సిబ్బంది నిర్వహిస్తున్న ఇంటింటా సర్వేను పరిశీలించారు. కార్యక్రమంలో వైద్యాధికారి ప్రశాంతి, టీబీ ల్యాబ్ సూపర్ వైజర్ వీర బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎంపీ ఎంవీవీ జన్మదిన వేడుకలు


పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేస్తున్న ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ

ఎంవీపీకాలనీ: విశాఖ ఎంపీ, వైఎస్సార్ సీపీ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త ఎంవీవీ సత్యనారాయణ జన్మదిన వేడుకలు శనివారం లాసన్స్ బే కాలనీలోని పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ప్రజా ప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకుల సమక్షంలో ఎంపీ బర్త్‌డే కేక్ కట్ చేశారు. పలువురు నాయకులు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా తనకు శుభాకాంక్షలు తెలిపిన పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులకు ఎంపీ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నిర్వహించిన పలు సేవా కార్యక్రమాల్లో ఎంపీ పాల్గొన్నారు. అరకు ఎంపీ జి.మాధవి, మేయర్ గొలగాని హరివెంకటకుమారి, ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్, వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షుడు కోలా గురువులు, పార్టీ ఉత్తర సమన్వయకర్త కె.కె.రాజుతో పాటు తూర్పు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

సిటు సమ్మె విఫలం

దాబాగార్డెన్స్ : జీవీఎంసీ అన్ని విభాగాల్లో సిటు తలపెట్టిన సమ్మె విఫలమైందని జీవీఎంసీ కాంట్రాక్ట్ వర్కర్స్ అండ్ లేబర్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు ఎం.ఆనందరావు, ప్రధాన కార్యదర్శి ఆర్.సత్యం పేర్కొన్నారు. సమ్మె ప్రభావం ఎక్కడా కనిపించలేదన్నారు. వాటర్ సెక్షన్‌లో సమ్మె ప్రభావం పూర్తిగా లేదన్నారు. సిటు పోరాటాలు కార్మికుల శ్రేయస్సుకు కాదని, ఉనికి కాపాడుకోవడానికేనని ఆరోపించారు. జీవీఎంసీలో కార్మికులను మభ్యపెడుతూ తమకు లేని బలాన్ని ఎక్కువగా చూపించుకోవడానికి బూటకపు వాగ్దానాలతో సమ్మెలు చేయడమే పనిగా పెట్టుకుందన్నారు. దీనివల్ల కార్మికులకు ఒరిగేదేమీ లేదన్నారు. సూయిజ్ ఫాంలో వాహనాలు ఆపడానికి ప్రయత్నించినప్పటికీ, కార్మికులు ప్రతిఘటించి వాహనాలు తిప్పడం జరిగిందన్నారు. అసలు సిటు సమ్మె ఎందుకు చేస్తుందో, ఎందుకు విరమించుకుంటుందో ఎవరికీ తెలియదన్నారు. పారిశుధ్య కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం అడగకుండానే రూ.6 వేలు ప్రకటించి 2009 అక్టోబర్ నుంచి అమలు చేస్తుందన్నారు. అలాగే జీతం రూపంలో మరో రూ.3వేలు పెంచిందన్నారు.

సచివాలయ ప్లానింగ్ సెక్రటరీ సస్పెన్షన్

గాజువాక : జీవీఎంసీ 85వ వార్డు ఫార్మాసిటీ కాలనీ సచివాలయం ప్లానింగ్ సెక్రటరీ ఐ.సూర్యసాయి సస్పెండయ్యారు. ప్లానింగ్ సెక్రటరీగా విధులు నిర్వహిస్తున్న ఆయనకు గాజువాక నియోజకవర్గంలోని పోలింగ్ స్టేషన్-28కి బూత్ లెవల్ అధికారి (బీఎల్‌వో)గా కూడా బాధ్యతలు అప్పగించారు. ఓటరు జాబితాలపై ఇటీవల నిర్వహించిన ఇంటింటి సర్వే కార్యక్రమంలో ఆయన నిర్లక్ష్యంగా వ్యవహరించినట్టు ఈఆర్వో డి.లక్ష్మారెడ్డి.. కలెక్టర్‌కు నివేదిక అందజేశారు. దీనిపై స్పందించిన కలెక్టర్ మల్లికార్జున ప్లానింగ్ సెక్రటరీని సస్పెండ్ చేస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.

బ్యాంక్ ఆఫ్ ఇండియా Bank of India BOI
కొత్త రోడ్డు (టౌన్) బ్రాంచ్, పూర్ణా ట్రేడ్ సెంటర్, పూర్ణామార్కెట్, విశాఖపట్నం-530001, ఫోన్: 0891-2551545, మొబైల్: 95425 55487, ఇ-మెయిల్: KothaRoad.Visakhapatnam@bankofindia.co.in

సెక్యూరిటైజేషన్ చట్టం నెం.54/2002 ప్రకారం ఇ-వేలం ద్వారా అమ్మకపు ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని రూలు 8(6) నిబంధనలతో పఠనబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన బ్యాంక్ ఆఫ్ ఇండియా, కొత్త రోడ్డు (టౌన్) బ్రాంచ్‌కు మెస్సర్స్ కళ్యాణ్ ఇండస్ట్రీస్, ప్రొప్రయిటర్ శ్రీ కదిమిశెట్టి కళ్యాణ్ ప్రసాద్, తండ్రి: త్రినాధరావు (ఋణగ్రహీత), శ్రీమతి కదిమిశెట్టి సుశీల, భర్త: కె.త్రినాధరావు (హామీదారు), డోర్ నెం. 48-7-68/1, శ్రీనగర్, రామాటాకీస్, విశాఖపట్నం-530016 వారు చెల్లించవలసిన బకాయి రూ.63,67,406.66 పై. (అక్షరాల అరవై మూడు లక్షల అరవై ఏడు వేల నాలుగు వందల ఆరు రూపాయలు మరియు అరవై ఆరు పైసలు) + తేది 30.09.2017 నుండి వడ్డీ మరియు ఖర్చులను కలిపి రాబట్టుకొనుటకు బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిచే నిర్మాణాత్మక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన దిగువ వివరించిన స్థిరాస్తిని తేది 21-10-2023న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని సాధారణ ప్రజానీకానికి ముఖ్యంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)లకు తెలియజేయడమైనది.

సదరు వేలం అమ్మకం ఆన్‌లైన్ ద్వారా బ్యాంక్ యొక్క సర్వీస్ ప్రొవైడర్: M/s MSTC, ఇ-వేలం పోర్టల్: https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp లేదా https://ibapi.in వెబ్‌సైట్ల ద్వారా క్రింది పేర్కొన్న తేది, సమయంలో జరుగునని ఇందుమూలంగా ప్రకటన. ఆసక్తిగల బిడ్డర్లు ఇ-మెయిల్ చిరునామా, పాన్ కార్డు మరియు ఇ-వ్యాలెట్ కలిగియుండవలెను. ఆన్‌లైన్ శిక్షణ, ఇ-వ్యాలెట్ ద్వారా ఇఎండి సొమ్ము డిపాజిట్ చేసేందుకు మరియు ఇ-వేలంలో పాల్గొనేందుకు సర్వీస్ ప్రొవైడర్‌ను సంప్రదించగలరు: M/s. MSTC, డి.ఎమ్. శ్రీ సౌరభ్ కుమార్, ల్యాండ్ లైన్ నెం.033-40645207, మొబైల్ నెం.09811146516. ఇ.ఎం.డి. సొమ్మును చెల్లించి, బిడ్స్ కాపీలు, పాన్‌కార్డ్ కాపీ, యుటిఆర్ నెం. తెలియజేస్తూ దిగువ తెలిపిన అధీకృత అధికారికి తేది. 20-10-2023 లోపు అందేటట్లు పంపవలెను.

ఇ-వేలం తేది & సమయం: 21-10-2023, ఉ॥ 11.00 గం.ల నుండి సా॥ 5.00 గం॥ వరకు
(ప్రతి 5ని॥ల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో) ఆన్‌లైన్ బిడ్స్‌ను సమర్పించుటకు ఆఖరి తేది. 20-10-2023

స్థిరాస్తుల వివరములు

ఆస్తి నెం.1: (మెస్సర్స్ కళ్యాణ్ ఇండస్ట్రీస్ ప్రొప్రైటర్: శ్రీ కదిమిశెట్టి కళ్యాణ్ ప్రసాద్, తండ్రి: త్రినాధరావు గారికి చెందిన ఆస్తి): విజయనగరం జిల్లా, బొబ్బిలి, గ్రోత్ సెంటర్, గొల్లపల్లి, సర్వే నెం. 35 & 36 భాగం, 35/1, 35/2, 35/3, 35/4, 35/5, 35/6, 35/7, 35/8, 35/9, 35/10, 36/1, 36/2, 36/3 సబ్ డివిజన్‌లు, ప్లాట్ నెం. 287/ఇ నందు 920 చ.మీ.ల భూమి మరియు అందలి షెడ్ భవనం. హద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 287/డి, దక్షిణం: 24 మీ.ల వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం.287/ఎఫ్, పడమర: ప్రతిపాదిత నీటిపారుదల చానల్.

రిజర్వు ధర: రూ. 26,06,000/-	ధరావత్తు: రూ. 2,60,600/-	బిడ్ పెంపుదల: రూ. 25,000/-

ఆస్తి నెం.2: (శ్రీమతి కదిమిశెట్టి సుశీల, భర్త: కె.త్రినాధరావు గారికి చెందిన ఆస్తి): విశాఖపట్నం, జీవీఎంసీ పరిధి, ద్వారకానగర్ సబ్-రిజిస్ట్రార్ ఆఫీస్, శ్రీనగర్ ఏరియా, అల్లిపురం, వార్డు నెం. 28, బ్లాక్ నెం. 24, ప్లాట్ నెం. 12 & 13, అసెస్‌మెంట్ నెం. 49999/879, టి.ఎస్ నెం. 688/1 భాగం, డి.నెం.48-2-11/3 నందు మొత్తం 600 చ.గ.లు లేదా 501.678 చ.మీ.లలో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు వాటా 25 చ.గ.లు లేదా 20.903 చ.మీ.ల స్థలంతో అందలి క్రిస్టల్ వెస్ట్ రెసిడెన్షియల్ కాంప్లెక్స్ గ్రౌండ్ ఫ్లోర్ నందు 600 చ.అ.ల ఫ్లాట్ నెం. 103 యావత్తు. హద్దులు: ఉత్తరం: కొన నన్నాసిరావు గారి ఇల్లు, దక్షిణం: ఎమ్ఆర్ కాలేజ్ మరియు కె వి శ్రీనివాసరావు గారి భవనం, తూర్పు: క్రిస్టల్ కమర్షియల్ కాంప్లెక్స్, పడమర: 40 అడుగుల వెడల్పు రోడ్డు. గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నెం. 103 కు హద్దులు: ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఉమ్మడి వరండా, తూర్పు: ఫ్లాట్ నెం.104, పడమర: మెట్లు.

రిజర్వు ధర: రూ. 20,18,000/-	ధరావత్తు: రూ. 2,01,800/-	బిడ్ పెంపుదల: రూ. 25,000/-

ఆసక్తి గల బిడ్డర్లు స్థిరాస్తి తనిఖీ కొరకు, వేలం నియమ నిబంధనలు మరియు ఇతర వివరముల కొరకు వెబ్‌సైట్ https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp లేదా https://ibapi.in ను సందర్శించండి. బ్యాంక్ ఆఫ్ ఇండియా, కొత్తరోడ్డు టౌన్ బ్రాంచ్ సీనియర్ మేనేజర్, శ్రీ బి రామమోహన రావు (ఫోన్:95425 55487) గారిని లేదా చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి శ్రీ ఎమ్. కృష్ణ చైతన్య (ఫోన్: 9246504751) గారిని సంప్రదించండి.

తేది: 16-09-2023, ప్రదేశం: విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా

సండే క్లాసిఫైడ్స్ సాక్షి

Education

JOB TRAINING

■ SAP BODS real Time Training & Job Placement. Min. Salary 1L/Month. Eligibility : Any Graduation & Career Gap. Ph : 99499 34949 [V- 4832]

Real Estate

FLAT FOR SALE

■ 1000 Sft New 2 BHK Flat For Sale at MVP Sector -9, S/F, C/Park, No GST, Include All Price 60 Lacs. Ph : 93464 66648, 82476 62687 [V- 2145]

■ 2 BHK Flats for Sale 1185 Sft, East & West Facing Under Construction at SABBAVARAM. Cont : 77998 56857, 89788 85414 [V-2138]

■ 3 BHK Flat 1645 Sft Road Facing at Madhurawada Flat For Sale. Contact : 92900 76667 [V-2139]

■ 2 B/R Flat 835 Sft., 2nd Floor Sujatanagar Opp : Ravindra Bharathi School 2nd Building from BRTS Road. Contact : 73963 87353 [V- 797405]

■ 3BHK 1800 Sft. N/E/F Floor one Flat near Saradhapeetam, Chinnamushidiwada. Loan available. Ph : 93987 12347, 80995 26669 [V- 2716]

■ 5BHK 3000 Sft. DLX Flat for sale at Hotel Daspalla Executive Court Ramnagar with Car Parking. Cont : 98491 14699 [V- 11106]

■ MVP Colony, Sector-6, 2 BHK, 1100 Sft, North Facing Lift & Car Parking Available. Ph : 70323 64567, 94930 75319 [V- 11109]

■ పెందుర్తి ప్రశాంతినగర్‌లో 3BHK ఫ్లాట్స్, 1390 Sft., BRTS Road కి 1/2 కి.మీ. దూరంలో అమ్మకంనకు కలవు. ఫోన్ : 98857 08968 [V-11108]

■ 3 BHK 1430 Sft. West Facing Flat & 77 Sft. Car Parking in Dwarakanagar prime area for sale. Cont: 89194 40123 [V- 8432]

■ Luxury Flats For Sale : 2 BHK - 1100 Sft, 3 BHK - 1550 Sft, with Car Parking, Lift, CCTV, Generator etc at H.B.Colony. Ph : 79898 51977, 96031 86667 [V- 797304]

■ Flat For Sale in Visalakshinagar 2 BHK - 1050 Sft @ 6,000/-, Car Parking, Lift, etc. Ph : 79898 51977, 96031 86667 [V- 797305]

FLATS FOR SALE @ MADHURAWADA Opp. WESTSIDE 300 Mtrs from NH-5, Jathara Jn. ☛3BHK, 1500 Sft, E/W Facing ☛Max. loan facility SUMO HEIGHTS, VIZAG 6281747059, 9866862798

FLATS FOR SALE new 1350 sft WEST facing only @ SEETHANNA GARDENS near Punjab Hotel Jn. MADHAVADHARA 9849999393, 9550255999

FLATS FOR SALE Gated Community, 2 BHK, 1225 Sft. & 1110 Sft., NEW FLATS, Vaisakhi Skyline, Yandada, Vizag with ATTRACTIVE PRICE 8184815118 8520957200

Cool.. Cool.. Cool.. TERRACE COOLING TILES A STONE DECOR # 1-3/1, Opp.YSR Cricket Stadium, Madhurawada, Vizag- 41 Contact: 90665 88821, 99665 88831, 8886 777 888

■ New 3 B/R 1800 Sft + 100 Sft Car Park E/F Each Floor 1 Flat @ P.M.Palem, Nr. SBI Bank, Sri Thulasinagar. Ph : 88855 40054, 93461 39269 [V- 4904]

■ 860 Sft. 2 BHK 36 Lakhs only 2 BHK N/S Facings, Ready to move, Limited Flat only, Sheelanagar, New Flats. V.A.Raju Builder. Ph : 99121 91361, 73306 75464 [V- 2693]

■ 2 BHK Flat Sale @ 29 Laks Only. at Sheelanagar.. S/F, First Floor, Car Parking, 350 Metes to Main Road. Cont : 88941 99419 [V-2975]

■ Tagarapuvalasa: Ready to Occupy 950 Sft E&W Facing Flats Sale in VMRDA Layout RERA Approved with all Pollutions free Zone ✆ 9866746418 [G-900]

■ Ultra Luxury Ready to Occupy 3BHK Flats for Re Sale at RK Beach, Beach Facing Project beside Novotel Hotel. Contact: Laxmi 9052410253 [H-788554]

■ వేపగుంట, కృష్ణరాయపురం, 955 Sft, 2 BHK, రెడీ టు ఆక్యుపై గృహప్రవేశం, రోడ్ ఫేసింగ్, వాస్తు, లిఫ్ట్, కార్ పార్కింగ్ 9396558800, 9246628802 [G-7632]

■ లంకెలపాలెం, RK లేఅవుట్, 2BR, 925 sft, వాస్తు, శాంతి టాలెంట్ స్కూల్ దగ్గర, ఈ నెల ఆఫర్ GST మినహాయింపు, కార్‌పార్కింగ్, లిఫ్ట్, HDFC లోన్స్. 9396558800, 9246628802 [G-7658]

FARM LAND FOR SALE

■ సుదీనా అగ్రో ఫామ్స్ వారి నూతన వెంచర్, కేవలం గజం661/- రూ. మాత్రమే, ఎర్రచందనం,ఫామ్‌ల్యాండ్,విజయవంతంగా 6 వెంచర్లు కంప్లీట్ చేసుకుని, 7వ వెంచర్ మీ ముందు వచ్చింది. అతిపెద్ద మెగా100ఎకరాలు వెంచర్, కనిగిరికి అతి సమీపంలో.ఫోన్ : 9030419029 [H-189592]

Individual Building 233 sq.yds SALE (Gr+ 3 flrs) 6000 SFT in Dabagardens suitable for any Commercial / Residential... contact : 7032437329, 7032190329

HOUSE FOR SALE 60 SQ.YDS Gandhi Nagar Street Arilova 91828 28978 98487 09850

HOUSE FOR SALE 225 sq.yds. Commercial / Residence G+2 Floors Independent Building at AKKAYYAPALEM, Visakhapatnam is for sale. Contact: Ph: 93811 09499

COMMERCIAL PROPERTY SALE in DABAGARDENS, Saibaba Street 135 Sq.yds, south-west corner, 2 way road facing, @1.5 L per sq.yd. (no brokers) 9030090986, 8374612986

HOUSE FOR SALE

■ Indivudal House, 4 Floors building Around 69 Sq.yard at Allipuram. Mothly 30,000/- Rent, Coming Opposite Bengaluru Bakery Line, Main Road Allipuram. Ph : 79972 04848 [V-11110]

■ పెందుర్తి క్రొత్త హైవేకి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ లే అవుట్‌లో E/F 130 చ॥ గ॥ సెల్లార్ + 2BHK క్రొత్త ఇండిపెండెంట్ ఇల్లులు (2) నిర్మించి ఇవ్వబడును. లోన్ సౌకర్యం. ఫోన్ : 81431 42265 [V- 2718]

■ 220 Sq.yds VUDA HIG Forth Phase LIG 151, 152 Old Houses For Sale at VZM, Kanapaka Ayyannapeta. Cont : 93816 21189 [V- 471]

■ పెందుర్తి జుత్తాడలో 130, 150 చ॥గ॥ ఇండివిడ్యువల్ G+1, 2 BHK N/F, S/F 30' రోడ్ హైవేకి 200 మీటర్ల దూరంలో & 6 లైన్స్‌కి 1/2 కి.మీ. దూరంలో అమ్మకం. ఫోన్ : 99493 47651, 85229 04114 [V- 797297]

■ ఇల్లు అమ్మబడును. "55 లక్షలకి" ఇండివిడ్యువల్ 3 Floor, Single Bed Rooms, శ్రీనివాస్‌నగర్, విశాఖపట్నం. ఫోన్ : 74166 58899 [V- 10999]

■ Sale,309 sq.yd site with 3bhk house for sale simhapuri layout, VUDA colony, vepagunta. Vepagunta to simhachalam road. 7729839475, 7799876245 [G-7660]

స్థలం అమ్మకం

■ విజయనగరం, పద్మావతినగర్, శ్రీ వెంకటేశ్వర నగర్ కాలనీ లే అవుట్‌లో వుడా అప్రూవ్ ప్లాట్ నెం. 208, 390 చ॥గ॥లు (40x80, West Facing) స్థలం అమ్మకంనకు కలదు. ఫోన్ : 94401 23223 [V- 2136]

www.sakshi.com

VMRDA PLOTS FOR SALE Well developed VMRDA Layout with Fully Developed Amenities & Ready to Registration. Well Connected Transport facility. ✧BODDAM ✧SABBAVARAM ✧S.KOTA ✧CHEEPURUPALLI 9908163162, 8886913344

PLOT FOR SALE Sujathanagar, Subadra gardens 248 sq.yds PLOT with shed, Dr.No. 4-130/3/2, East : 28, South : 78.6, West : 27.6, North : 82.4 South 33 ft. Road, West 40 ft. Road contact: 9848482728, 9346826838

PLOT FOR SALE Sujathanagar, C1 Zone, near Satya Sai Baba Temple 155 sq.yds (28x50) [G+2 Plan approved PLOT] South facing, 20 ft. Road 9848482728, 9346826838

ప్లాట్స్ ఫర్ సేల్ అనకాపల్లి బస్టాండ్‌కి 5 కి.మీ. దూరంలో NH-5కి 1.5 కి.మీ. దగ్గరలో కశింకోట మండలం, సంపత్‌పురంలో 111 గజాలు, 133 గజాలు గల 2 ప్లాట్స్ ఫుల్ డెవలప్డ్ లేఅవుట్‌లో గజం అతి తక్కువ ధరకే (కేవలం 6 వేలు మాత్రమే) అమ్మకానికి కలవు. ☞ డైరెక్ట్ ఓనర్స్ ప్లాట్స్.. నో బ్రోకర్స్ ప్లీజ్. 9505366670, 7093884957

■ లంకెలపాలెం ఉడా లే అవుట్‌లో 333 గజాలు స్థలం అమ్మకం. సౌత్ & వెస్ట్ కార్నర్ బిట్. గజం కేవలం 6,999/- మాత్రమే. ఫోన్ : 93932 71777 [V-780434]

PLOT FOR SALE

■ 220 Sq.Yds VUDA Approved Plot at Gudivada Village Near Avanthi Engg College, Tagarapuvalasa. Plot For Sale. Ph : 92900 76667 [V-2140]

■ భోగాపురము నందు గల Surya లే అవుట్‌లో Sai Villas Phase-1లో హైవే నుండి 3వ Plot అమ్మకమునకు కలదు. ఫోన్ : 93463 88007 [V- 2980]

■ DTCP Approval Plots for Sale Sq yard 5,999/- Only 150 Sqy to 450 Sq yards. Near Madturu petrol bunk towards Kondakarla road. Bangkok trip free. Ph : 98666 66595 [V-2135]

■ శ్రీకాకుళంటౌన్, అరసవల్లి MLA మిల్క్ సెంటర్ దగ్గర 100 చ॥గ॥ (2 సెంట్లు భూమి) వైశాల్యం గల తూర్పు, ఉత్తర ఫేసింగ్ గలవి. 2 ప్లాట్లు అమ్మకమునకు కలవు. ఫోన్ : 95331 22308 [V-2134]

SITE FOR SALE VUDA APPROVED 300 SQ.YDS at Ayodhya Nagar Madhurawada, South Facing, Medical Layout 91828 28978 98487 09850

■ GVMC 77వార్డులో 5 లక్షలకే 111 గజాలు 55 బిట్లు దగ్గరలో ఇల్లులు, బస్సులు, బజార్, స్పాట్ రిజిస్ట్రేషన్, EMI సదుపాయం కూడా కలదు. డైరెక్ట్ పార్టీస్. ఫోన్ : 73864 14017 [V- 794486]

■ పెందుర్తికి 4 కి.మీ దూరంలో VUDA అప్రూవ్డ్ West Face 200 చ॥గ॥ ప్లాటు, చింతలపాలెం East Face పంచాయితీ ప్లాటు కలవు. ఫోన్ : 93482 26195 [V- 3206]

■ 2 లక్షల 99వేలకే ఇన్వెస్ట్‌మెంట్ ప్లాట్లు @ అనకాపల్లి మరియు 4 లక్షల 40 వేలకే గేటెడ్ కమ్యూనిటీ ప్లాట్లు @ కొత్తవలస. ఫోన్ : 88852 87788 [V- 794696]

■ ఎయిర్‌పోర్టు దగ్గర కొత్తపాలెం నుండి నరవ వెళ్లే రోడ్డులో పరదేశమ్మ గుడి దగ్గర పంచాయితీ లేఅవుట్ నందు E/F ప్లాట్లు అమ్మకం కలదు. ఫోన్ : 79818 69451 [V- 780433]

■ లంకెలపాలెం - అనకాపల్లి హైవేకి ఆనుకొని మారేడుపూడి జంక్షన్‌లో కమర్షియల్ స్థలం 326, 653 గజాలు (N/F). సబ్బవరం - బత్తివాని పాలెం లే అవుట్‌లో 195 గజాలు, 2 రోడ్డు కార్నర్, 40 అ॥రోడ్డు, పెందుర్తి దగ్గర గండిగుండంలో 115 గజాలు. ఫోన్ : 98851 66445 [V- 797282]

■ Open Plots For Sale. VUDA Apporved Layout in Villas Project Anakapalli. Cont : 98480 39898, 70138 77535 [V-780432]

■ Plot for Sale, Near Kothavalasa Clear Title with LP Number, Fully Developed 267 Sq.yards, East Facing. Cont : 70139 30509 [V- 2115]

■ వేపగుంట దగ్గరలో లక్ష్మీపురం, రాంపురం మెయిన్ రోడ్‌కి దగ్గరలో ఇండివిడ్యువల్ ఇల్లులు, స్థలంలు కలవు, పెందుర్తిలో - 240 చ॥గ॥లు VUDA Site కలవు. ఫోన్ : 96421 94369 [V- 11058]

■ ఆనందపురం దగ్గర VUDA అప్రూవ్డ్ 167 మరియు 200 చ॥గ॥ Plots 40 Ft. రోడ్డుతో వెంటనే ఇంటిని కట్టుకొనుటకు అనువైన స్థలాలు అమ్మకానికి కలవు. సంప్ర : 94625 55999 [V- 2830]

TO-LET COMMERCIAL

■ 3800 Sft. 2 Storied Building for Rent. Suitable for Banks / Offices / any Corporate Office at Madhilapuri Colony, Madhurawada. Ph : 98491 14699 [V- 11107]

www.sakshi.com

TO-LET

■ First Floor 100 Sft. Shop for Rent in Kasimkota Suitable for Office & Business. Cont : 76758 13632 [V- 3207]

■ Shops rental First Floor 1800 Sft. Second Floor 2000 Sft. Lift available Old Dairy Farm, Aadarshnagar, Opp. Apollo Pharmacy. Ph : 94405 75284 [V- 797316]

Services

GOLD LOANS

■ లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 10987]

OLD AGE HOME

■ Elder Home గాజువాక & అక్కయ్యపాలెం వృద్ధుల ఆశ్రమం. వృద్ధులకు మంచాన వున్న వారికి మంచి వాతావరణం, ఆరోగ్యకరమైన భోజనం 24 గం॥ వైద్యసేవలు. హోమ్‌కేర్ సర్వీస్ కలదు. ఫోన్ : 87904 49799, 90103 92178 [V- 797353]

SEPTIC TANK CLEAN

■ విజయ్ సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ హైటెక్ మిషన్‌తో ఇరుగుపొరుగు వారికి ఎలాంటి దుర్వాసన లేకుండా 5 ని॥ల్లో క్లీన్ చేయబడును. ఫోన్ : 93931 55552, 96765 57552 [V-2122]

XEROX

■ వినాయక చవితి ఆఫర్ : KONICA వారి A3 జిరాక్స్, ప్రింట్, స్కాన్ మొదటి 50 వేల కాపీలు ఉచితం. 3 సం॥లు అదనపు వారంటీ. శ్రీలక్ష్మి ఎంటర్ ప్రైజెస్. ఫోన్ : 98666 81666 [V- 4947]

Wanted

■ కొత్తవలస దగ్గర మా తోటలో ఉండి వ్యవసాయ పనులు చేయుటకు భార్యాభర్తలు కావలెను. ఇల్లు, కరెంట్ ఇచ్చి నెలకు 16,000/-. సంప్ర : 98481 10029 [V- 797298]

■ Sunrise Online and Retail Marketing Company. Wanted Digital Marketing Staff and Photoshop Designers. Salary : 15k to 18k. Cont : 94411 34356 [V-794487]

■ Wanted Teachers for VIII - X (Eng, Maths, Phy, Biology, Social. Salary : 15k -20k P/F). LKG - V (Eng, Maths, Evs, Salary : 12k) Little Garden School. Town Kotharaod. Ph : 98486 97336 [V-5919]

■ మా ఆఫీసు న్యూ ఫ్రాంచైజీ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్ టైమ్ / ఫుల్ టైమ్ గా వర్క్ చేస్తూ 15వేలు ఆపైన సంపాదించే అవకాశం. సంప్ర॥ 9177736926. [M-1221618]

■ విశాఖపట్నం మద్దిలపాలెంలో సెక్యూరిటీ గార్డులు 75 మంది కావలెను. 8 గం॥కు రూ. 12,000/-, 12 గం॥కు 16,500/- PF & ESI ఉచిత నివాసం, సబ్సిడీపై భోజన వసతి. ✆ 70939 31732 [B-1206643]

■ Wanted VRS/Retd., House wifes, 10th Pass. Age : 25 Yrs. & Above, Part/Full. Cont : 79894 73891 [V- 11692]

■ లేడీ రిసెప్షనిస్ట్ టెలీకాలర్ కావలెను. Qlf : 10th to డిగ్రీ, Salary 10,000/- వర్క్ లొకేషన్ మర్రిపాలెం. ఫోన్ : 99482 86429 [V- 5930]

■ ఉత్తరాంధ్ర పార్ట్ వాలంటీర్స్‌గా పాత జిల్లాలైన విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం, తూర్పు గోదావరి జిల్లాలలో పనిచేయుటకు మహిళలు, పురుషులు కావలెను. నెలకు 5,100/ జీతం. ఫోన్ : 94940 46905 [V-11699]

■ వైజాగ్, పీలావస్, గాజువాకలో మా ప్రముఖ షాపింగ్‌మాల్ యొక్క గోడౌన్స్ (Ware house) నందు స్టిక్కరింగ్, ప్యాకింగ్ చేయుటకు 18-35 సం॥లు గల యువతీ, యువకులు కావలెను. జీ : 9,000/- ఫోన్ : 97046 37370, 97051 94390 [V-26452]

■ విశాఖపట్నం నందు లాడ్జి & రెస్టారెంట్‌లో పనిచేయుటకు రిసెప్షనిస్ట్ / బెల్‌బాయ్స్ / వెయిటర్స్ & హౌస్ కీపింగ్ (F) కావలెను. సంప్ర : 92462 34599 [V- 2717]

■ HR ఆఫీస్ అసిస్టెంట్, అకౌంటెంట్, హౌస్ కీపింగ్, డ్రైవ్ క్లీనింగ్, స్క్రాప్ ప్యాకింగ్ బాయ్స్, పోర్టులో సెక్యూరిటీగార్డులు, ఫీల్డ్ సూపర్‌వైజర్లు కావలెను. RSR, 3వ ఫ్లోర్ Only విమల్ షోరూంపై, జిల్లా కోర్టు - జగదాంబ రోడ్డు, వైజాగ్. ఫోన్ : 77029 59468 [V-1025]

■ మీరు కొనలేకపోయినా 100 గజాల భూమిని (స్థలాన్నిబట్టి) కొనిపించడం ద్వారా గిఫ్టమనీ / హ్యాపీమనీ సంపాదించుకొనుటకు కావలసిన వారు స్వయంగా సంప్రదించగలరు. శ్రీగంధం ఫామ్‌ల్యాండ్‌కు EMI కలదు. 63001 72408 [V-2130]

■ కైలాసగిరి రోడ్డు దగ్గర మిల్క్‌బూత్ & ఎండాడలో జనరల్ స్టోర్స్‌లో వర్క్ చేయుటకు సేల్స్ బాయ్స్ & గర్ల్స్ కావలెను. టైమింగ్స్ 6:30 AM - 2 PM & 11AM - 7 PM, కైలాసగిరి & ఎండాడ పరిసర ప్రాంతాల వారికి ప్రాధాన్యత. ఫోన్ : 85009 32486, 73964 62489 [V- 797404]

■ రామకృష్ణ గ్రూపు, Hyd, VJA, బెంగుళూరు, చెన్నై కొరకు సూపర్‌వైజర్లు, టీం లీడర్లు, అడ్మిన్స్, మేనేజర్లు కొరకు Ex. ఆర్మీ స్టాఫ్ కావలెను. భోజనం+వసతి+మంచి జీతం కలదు ✆ 94916 51122, 94918 21122 [B-1206736]

■ హెల్త్ రిలేటెడ్ కంపెనీలో పార్ట్‌టైమ్ వర్క్ చేయుటకు 25 సం॥ పైబడిన స్త్రీ/పు కావలెను. ఆఫీస్ : Near డైమండ్‌పార్క్. సంప్ర : 80741 16812, 95731 64527 [V- 797402]

■ Wanted Car Driver we will provide Accommodation. Qlf : 10 Pass/Fail. Near Marripalem. Ph : 84989 55446, 70084 61445 [V- 11693]

■ ప్రియంకాస్ విద్యోదయ హైస్కూల్, నీలమ్మ వేపచెట్టు దగ్గర పనిచేయుటకు స్కూల్ ఆయాలు, వాచ్‌మెన్‌లు, బాత్‌రూమ్ క్లీనర్స్ (మగ / ఆడ) వెంటనే కావలెను. జీతం : 10,000/-. సంప్ర : 81251 80019, 85228 09192, 91775 98989 [V-8960]

■ ప్రముఖ ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ కంపెనీలో డెలివరీ ఎగ్జిక్యూటివ్స్‌గా పని చేసుకుంటూ మంచి ఆదాయం సంపాదించుకునే అవకాశం. 040-41892546 [G-7820]

■ రామకృష్ణ ఓల్డేజ్ హోమ్ (AP No.1) విజయవాడ. ఇండ్లలో ముసలివారికి సేవ చేయుటకు M/F కావలెను. భోజనం+వసతి కలదు. జీ: 15-16 వేలు ✆ 960 320 3355, 8247 500 792 [B-1206735]

■ హరేకృష్ణ హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ కావలెను. ఫ్రీ వసతి+ భోజనం. జీతం:18K. హైదరాబాద్: Ph: 9640258899, విజయవాడ: 9640648899 [HA-612]

■ రామకృష్ణ ఓల్డేజ్ హోం (APNo.1) హైదరాబాద్‌లో శ్రీమంతుల ఇండ్లలో ముసలివారికి సేవచేయుటకు M/F కావలెను, భోజనం+వసతి, జీతం 15-16వేలు, ఫోన్ : 9618802390, 9912611122 [H-788525]

■ సత్యం హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలు చేయుటకు Exp. స్త్రీ / పురుషులు / నర్సులు కావలెను. జీతం: 20,000/- నుండి 25000/- వరకు ఇవ్వబడును. KPHB, Hyd. ఫోన్ : 8019117633 [HA-597]

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. సంప్ర. 9573633520, 9059633520. [M-1221708]

■ Wanted Male Class Incharges and Marketing Executives. Qualification Any Degree, Age Limit: 20 to 45 years. Place of Work Master Minds College. Vizag, Gajuwaka. Salary Negotiable. Contact: 8008556073, 9989893943 [G-4655]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.